పిట్టలదొర

గుడ్‌మార్నింగ్, గుడ్‌మార్నింగ్, కెరెకెరె గుడ్‌మార్నింగ్, ఏమిటండి ఏదో ఆలోచిస్తున్నట్లున్నారు. పిట్టు ఎవరికెయ్యాలా! ఏమిటా? అసా? బాగావుంది

మరి కాంగ్రెసు పార్టీ అని చెప్పాలంటారా? ఎందుకూ!... అరవై ఆరేండ్లవాడు పుట్టాం, అధికారం చేపట్టాం, కులత్వాలు రేపాం, భూములన్నీ ఆక్రమించాం, పెద్ద మొత్తాలు చేపట్టాం! ఎంత శాదన్నా జాతీయవాదులంకాదండీ! నిష్పక్షపాతి దృష్టి మాది! కాకపోతే ధనికులను ఆశీర్వదించి, పేదశాళ్ళనుమాత్రమే కదిలిస్తాం అనుకోండి. ఎందుకంటే కలకారి సోషలిజాన్ని మేము చేపట్టాం కదుర! కాబట్టి మేం చేసిన తప్పేమిటి?

పంచవర్ష ప్రణాళికల్లో పాడిపాటులు, పండిత నెహ్రూ చెప్పే మాటలు, ప్లానింగు కమిటీ తీసిన రాతలు ఆచరించలేని గీతలు! అందిపొందికలేని కూతలు, అతివాదులకు జాతీయ ప్రజల్ని బోర్లాట్టే నీతులు - అందుకనే మేం ఆదర్శాలు, ఆశయాలు కదిలేసి అభ్యుదయం సాగిస్తున్నాం సార్ అభ్యుదయం!

మా అభ్యుదయం ఏమిటంటారా! మా కెలివికి నిదర్శనం పన్నులద్వారా ఆదాయం రాబట్టడం. బట్టలపన్ను, చుట్టపన్ను, కిరాసెపన్ను, సిగరెట్టుపన్ను, బీడీపట్టపన్ను, అగ్గిపెట్టె పన్ను, అభివృద్ధి పన్ను, ఆక్ట్రాయ్ పన్ను, అగ్రహారపన్ను, వేసుపన్ను, చెట్టుపన్ను, నీటిపన్ను, కాటిపన్ను, పాటపన్ను, ఆటపన్ను, గేటుపన్ను, కంటే పన్ను, మింటేపన్ను, కొంటేపన్ను, అమ్మితే పన్ను, చస్తేపన్ను, పన్నుమీదపన్ను, ఇదెవరికి చాతనవుతుంది మీరేచెప్పండి! మొత్తం పన్నులు రెండో ప్రణాళికలో 1050 కోట్లుకేళా-మూడో ప్రణాళికలో 1750 కోట్లుచేసి తలపెట్టాం సార్ మరుగా మాగొప్ప!

అబ్బా! యీపేదజనంకంటే మాకు మాటల్లో మహాయిదిసార్! పరపతి పుట్టని పేదలకు మా సహకార పరపతి సంఘాలద్వారా డబ్బు సహకారంచేదామనుకున్నాం సార్! కాని, మేం ఏంచెయ్యగలుండి? పరపతిపుట్టనివాళ్ళవల్ల పనిజరగదేలేదని, కలవారికిస్తే కలసి వస్తుందనీ, అగ్రహారాలకే స్వప్రయోజన కమిటీలద్వారా లాభాలకోసం పరపతి సంఘాలన్నీ పది డబ్బున్నవారికే పట్టంకట్టాం సార్. ఇది మా 'సోషలిజానికి' తగ్గట్టుగా లేదాసార్?

ప్రకటనలు భారంగాలాగే కటిక దరిద్రులు ఖాళీగావున్న గ్రామకంఠాల్లో కాపురముంటే, పెద్దగా పెగాట్టీలు చేసి చెరగొడుతున్నాం సార్ జమాబందీల్లో పిటీషన్లుపెడితే గతం రికార్డులో ఖాయం చేసి కట్టవలసిన పన్ను బకాయిలు క్రింద చెంబు, తపేలా జేలం అర్జన్లు జారీ చేయిస్తున్నాంసార్! .. కాళ్ళంటే మాకెంతోయిదో మీచాలాసార్!

వర్షాభావం, వరదలు తెగుళ్లు పనుళ్ళతో రైతులకు కరువులొచ్చి శిస్తు రెమిషన్లు కోరితే పన్నులండైనా శిస్తులు కట్టమన్నాం తక్కావీ బకాయిలు తప్పకుండా చెల్లించమన్నాం. అధిక పన్నులు అప్పనంగా పుచ్చుకున్నాం సార్. ఇంతకంటే రైతులకు కావలసినంతేంటండి, మీ భూములకు బలంకావాలా! ఎముకల ఎరువుకావాలా! బోమికలు పిండి కావాలా! మీయింటికి సిమెంటు కావాలా! బిరన్ పర్మిట్ కావాలా! అమోనియా సల్ఫేట్ కావాలా! అన్నీ బ్లాక్ మార్కెట్లో భద్రంగా అట్టిపెట్టాంసార్. పర్మిట్లకోసం మా పద్దతు రండ్రా రండి! ఈ ఘనతంతా మా ప్రభుత్వానిదే దక్కాలిగా సార్.

అంతే కాదండీమా ప్రభుత్వోద్యోగుల్లో చాల మందికి, తిండి చాలకపోయినా బండచాకిరీ చేస్తున్నారని, జీతాలు పెంచకుండా కంచాలు కాలకుండా - లంచాలు భోంచేయమని తీర్మానం చేయించాం లంచం కొంచెంకూడ ఆపేచని నుంచాఫీసర్లను తగించి నంచులకొద్దీ లంచాలు భోంచేసే వంచకులను పెంచి పైకి పంపించాలని నిర్ణయించాం కంచే చేను మేస్తే లంచం మంచిగాదని ఎంచే బాడెకడండీ! చాల బాగుందికదూ!

ఇంతాచెప్పి అసలు విషయం చెప్పమరిచానండోయ్! బంజర్లు పంచనీ, కౌలుదార్లకు రక్షణ కలిగించమనీ ఆందోళనా, ఆలజడి, సమ్మెలు, సత్యాగ్రహాలు చేస్తే, అందరికీ ఆస్తి అమిరితే అలగాజనం తరిగి, కూలీలు పెరిగి, కలవారి ధనం కరిగి-సరదాగా తిరగమరిగిన పెద్దలు సత్యాసత్యం పడతారని కౌలుదారీ భక్షణచట్టం చేశాంసార్ భక్షణచట్టంబాగా కౌలుదార్లు రక్షణ చట్టంరానే వచ్చిందని ప్రభుత్వ మెవరిదో విచక్షణ లేకుండా పిటీషన్లు పెడితే చట్టంలో లొసుగులు జూపి, కొన్ని బుట్టదాఖలు చేశాం, కొన్ని కొట్టి పారేశాం. భూములాక్రమించదాన్జాయాలకు దిగే భూస్వాములు భూస్వాములకు పోలీసు బందోబస్తుయిచ్చి అమాయకులను కష్టించి చేసే కమతాలలో పుంచి దాడులు చేయించి పెట్టాంసార్. మా పోలీసు జాదిన కరువులదాన్ల చేరాక్తి పదవులు, పర్మిట్లు, పరిహారాలు కలిగిన వారికి కావలసినన్ని లైసెన్సులు సాన్ చెప్పగా యిస్తున్నాం సార్

భూస్వాముల భూములపోకుండా, పేదలకు రాకుండా గరిష్ఠ పరిమితులు పెట్టాం అంపశాలు, పంపశాలు, ఆమ్మశాలు, అన్యాక్రాంతాలు, అన్నీ అవకాశాలు కలిగించాం పుట్టినగుడ్డుకు, పుట్టబోయే బిడ్డకూడ ఆసీపాస్తులు కలిగించాం సార్ అందుకే మాకింత పేరు మరి మీరు కూడా గుర్తించండి!

మేం చెప్పింది నమ్మి మాకు వోటు వేస్తారా? లేక మీరు లాకీ దెబ్బలు కావాలా' గన్నీ పోటులు కావాలా! బీళ్ళు కావాలా' పోట్లు కావాలా' డైట్లు కావాలా? కావాలనేవాటికి కడ్డీ కట్టి మా దుడ్డుకర్రలతో బడ్డూలబడ్డింద మంటారా' గుడ్డలూడదీయించి గుండ్రంగా తిప్పుతుంటారా?

కర్రతోమోదగా బుర్రలు చితికి కారాగారాల్లో బంధించబడేదెంతమందో అంతేలేదు జేళంలో పోలీసు వాళ్ళతుపాకిగుళ్ళకు వారానికొకళ్లను బలిచేస్తున్నాం. పక్కపక్కన జరుగుతున్న పోలీసు కాల్పులు ప్రతివారిని బాధపెడుతున్నాయనీ, గత పాలనకంటె కాంగ్రెసు పాలనలోనే కాల్పులధికం జరిగాయనీ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌గారే చెప్పారు కదండీ!

మనిషిపై కరోనిక్‌పోసి అగ్గిపుల్ల గీసి నిజమున తగలేసి నిజాన్ని నిగ్గుతీసి న్యాయపాలనచేసే మా పోలీసుభటుల ఛండాలప్పనులు ఇండియాలో ఏ మూలా గుంపు చేసియుడదని పండిత న్యాయమూర్తులే ఖండితంగా చెప్పారు కదండీ! ఎవరేమి చెప్పినా, అహింసే మా లక్ష్యం, ధనవర్గం మా పక్షం, పేదలెడ నిర్లక్ష్యం, ప్రత్యక్షంగా చూసేదే సాక్ష్యం, యింకెందుకు భావ్యం -

ఇంతకంటె యింకా ఏమి చేయమంటారు చెప్పండి! కట్టుమని పదిహేను సంవత్సరాలు కాలేదు చెయ్యాలిసిన వాగ్దానాలన్నీ చేశాం, చెయ్యాలిసిన పేషాలన్నీ చేశాం, తలకాయలు మార్చుకోలేక తగూలుపడి చస్తున్నాం అనినీతికి, అక్రమ పక్షపాతానికి అగ్రస్థానం యివ్వడం న్యాయమే కద డీ! బంధుప్రీతికి ప్రథమస్థానం ఇస్తున్నాం, దుబారా దండిగా సాగిస్తున్నాం, జనానికి పొదుపు నేర్పుతున్నాం, ధనానికి అగుపు తొలగిస్తున్నాం!

ఇంకా ఎన్నికల్లో మా పంథా ఏమిటంటారా? పోట్ల కోసం కోట్లు వసూలుచేసి, కోట్లకోసం పోట్లు కొనాలనీ, కొంటే తప్పులేదనీ, అంతకంటే మార్గం లేదనీ, జారికి సీటు పోకుండా, మాకు పొట్టు రాకుండా, కలవారు కోట్లిస్తే, కత్తి, నుత్తి, ఎత్తేవాడుండడనీ ఖరారు చేశారు మా ముఖ్యమంత్రిగారు. ఎన్నికల్లో తిట్టో, కొట్టో, భయపెట్టో, మభ్యపెట్టో, దొడ్డిపెట్టో, ప్రతాపెట్టో, మా విజయం చేపట్టటమే మా విధానం సార్.

ఏమంటే మంచి సమయం మించిపోతోంది. ఆలస్తే ఆశాభంగం అలా చించుకోండి, బాగా ఆలోచించుకోండి ఒక్కమాట ఇవిగో రూపాలు - ఆకులం యీ కులం వోటడిగితే మీరు చీకు లేకుండా బాకుల్లా మా కులానికే వోటనండి నాది మీ కులం, మీది నా కులం, ఎన్నికలు పోతే మాకు రూకలు, మీకు ఆకులూ. కురవొద్దు సుమా!

మాకు డబ్బులేక రాలేదు, ఆస్తిలేక రాలేదు, పొస్తిలేక రాలేదు. ఉన్నది చాలకే. గుమ్మడికాయంత బంగారమంటే తక్కువట్టిందని తడవకట్టి గొంతేలమ్మ పండక్కి కూలీలకి కొన్నాంద విచ్చాం దీపావళిపండక్కి దిగాలు పడతావుంటే ఇంటికైదుగాడికి యిసుమంతపుచ్చుకు పారేశాం పక్కూరు పంచాయితీ ఎన్నికల్లో పార్టీకాళ్ళు పడిపోతారని పదిహేనొందలిచ్చాం ఇంతకూ గుమ్మడికాయలో గురివిందగింజ భాగం కాలా. యిళ్ళుకాకాలో, ఇళ్ళు కాకాలో, గుళ్లు కాకాలో, మళ్ళుకాకాలో, పులకళ్ళు కాకాలో అలాచించుకోండి, బాగా ఆలోచించుకోండి గుడ్ బై, గుడ్ బై, డబల్ గుడ్ బై.

శ్రీ అన్నే చలపతిరావు

మధురపు చెల్లించి ముక్కిన గోధుమలు మొత్తంగా కొప్పించేస్తున్నాం అప్పటికీ ఆహారం అందక ఆకలితో అలమటించే అలగా జనానికి అన్ని సౌకర్యాలు అమరుస్తున్నాంసార్ కర్రకమండలం, కాపీనం కాక చూచుకుంటే అక్షయపాత్ర అప్పగా యిప్పించి, ఆహారం కోసం జేళంలో విహారం చేయటానికి అనుమతి పత్రాలిస్తున్నాం. అయితే పంచవర్ష ప్రణాళికాంతానికి అక్షయపాత్రలు అందరికీ పుచితంగా అందచేయటానికికూడ ఆలోచిస్తున్నాం సార్.

అంతేకాదండీ మా దొరతనపు మాగేజిమెంటులో కావలసినంత కరెంటు, రోడ్లన్నీ సిమెంటు, అందరికీ తలంటు, ఇంటికొక పేషెంటు, సహించలేని పేషెంటూ, మా పని రేపటూ మా పని ముందంటూ, మంత్రులం మేమంటూ కాంట్రాక్టుల్లో పర్సెంటూ, అందులో మాపేజంటూ జనంలో కామెంటు, అరుణ పతాకపైపై అంటూ, ఎటుచూచినా మూంమెంటు, ఖబడ్దార్ అన్నాం!, మిమ్మల్నీ అంతే!

ఏమిటిసార్ అలాచూస్తారూ? మా రామరాజ్యంలో మాలాగానే అందర్నీ చూస్తామనుకున్నారా! మాకేందయా-ధర్మంలేదనుకున్నారా! తాతాకంపెనీ దరిద్రంలో దిగులుపడితే పదికోట్లు కడితే తంచా పారపేశామ్ సార్! అందుకనే మాసంస్థకు మళ్లా ఎన్నికల్లో పది లక్షలు దాన మిచ్చాడు. 20 కోట్ల పన్నులు యివ్వనవసరం లేదని మిల్లుయజమానులకు రాయితీ చేశాం ఇనుము, ఉక్కు, సిమెంటు, పంచదార చక్రవర్తులకు కావలసిన లాభాలు పెంచాం అప్పులు, సప్పులు, సబ్సిడీలు, పంపాం అప్పులు, సప్పులు, సబ్సిడీలు, రాజీలు పడ్డారుసార్-రాజీలు పేదలాక్రమించిన బంజర్లమీద పెంట్లీలు చేసి కలిగిన భూస్వాములకు కరువులు కిప్పిస్తున్నాం కరువులుదార్లు కాదంటే వాతోనే కాల్పులు చేయిస్తున్నాం సార్ భూస్వాముల ధనస్వామ్యంలో అహింసాయిత్యాలకు అడుపులేదనీ, ఘోరకృత్యాలెన్నిచేసినా, రాక్షసత్వాన్ని హద్దుమీరినా, కాదనే వారెవరనేగా నూరంపల్లిలో కాల్పులు జరిగాయి, ముగ్గురు మరణించారు భూస్వాముల కనుసన్నలలో మా ఏరియాలో మెలగకపోతే కలిగే ఫలితం - ఖబడ్దార్ 'మా సోషలిజం' పద్ధతికి, మా ప్రకర్షన పరిహారాల పరిహాలేదండీ! ఏమంటారు?

రాజకీయ బాధితులకు భూములిచ్చేందుకై పాతసాగుదార్లను 1900 మందిని బయటికి పంపా, యింకా పంపిస్తూనేవున్నాం అయితే ఎన్నికలకూడా వుడిలో ఎందుకు లెమ్మని ప్రాజెక్టుల క్రింద బంజర్ల అమ్మకాలను భద్రం చేశాంసార్

ఆ ప్రాజెక్టులంటే గుర్తొచ్చింది ఆంధ్రలో ఆనకట్టలూ, ఆనకట్టలో అంటారు ఆనకట్టలు కట్టించి ఆ నీళ్ళన్నీ పొలాలకంపితే ఆంధ్రలో వ్యవసాయం అభివృద్ధిచెంది - అదుగున పడ్డ పరిశ్రమలు బడిగా ముందుకొస్తాయని ఆలోచించి, ఆలోచించినాగాక్షుడు సాగర్‌ని పడకుండ్రం చేస్తున్నాం, శ్రీశైలాన్ని కాశీకి పంపిస్తున్నాం, పోచంపాడును వీసంపాలు చేస్తున్నాం ఇందుకుగాను ఇరుగు పొరుగు రాష్ట్రాలతో తగవులు తప్పక తక్కువయ్యాయని గులపతీ కమీషనన్లు వేస్తున్నాం సార్ ఆనకట్టలు అడుగునపడి, ఆహారసరుకు తీరక, అన్నం కావాలనేవారికి అమెరికా నుంచి వచ్చే 600 కోట్లు

విధులెక్కువ : నిధులుతక్కువ

[మూడవ పేజీ తరువాయి]

ప్రస్తుతం ఆంధ్రప్రాంతంలో సాలుకు 99,700 చేళ్ల ప్రత్తి, తెలంగాణాలో సాలుకు 15,700 చేళ్ల ప్రత్తి కలిసి మొత్తము 1,15,400 చేళ్ల ప్రత్తి (చేళ 1 కి 400 పౌన్లు) లేక 4,61,60,000 పౌన్ల ప్రత్తి ఉత్పత్తి అవుతున్నదన్నమాట అంటే మన నాలుగు లక్షల చేళ్లగాలు పూర్తిపనికి గనుక చేస్తే ప్రస్తుత ప్రత్తి ఉత్పత్తి చాలదు

అంటే ఇప్పటి కడుళ్లను నాలుగు లక్షల కడుళ్లకు పెంచి పనిచేయించినా కూడా యింకా ప్రత్తి మిగిలిపోతుంది.

ఇలావుండగా మనమే నూలుకమ్మవుతో నూలుధరలు పెరిగి నానాకష్టపడటం విచిత్రంగా లేదా!

పైగా యితర రాష్ట్రాలనుండి దిగుమతి చేసుకొన్నప్పుడు చేలకి సుమారుగ 20-0-0 వరకు రవాణా ఛార్జీలను భరించవలసి వస్తున్నది చేనేత పరిశ్రమపై యిదొక పెద్ద అదనపు భారం.

అందువల్ల ఆంధ్రదేశంలో విస్తారంగా నూలుమిల్లులను ప్రభుత్వ రంగంలోనీ, సైకోటు రంగంలోనీ, సహకార రంగంలోనీ నిర్మించడం చాల అవసరం.

సహకార నూలుమిల్లులపై ఆశ వ్యర్థమే

సహకార రంగంలో నూలుమిల్లులు స్థాపిస్తే చేనేత పరిశ్రమకు ఏవో సౌకర్యాలు సంధిస్తాయని చేనేత కాంగ్రెసువారు చేసిన ప్రచారం గుంటకట్లు నూలుమిల్లు ఉదాహరణను చూచిన తర్వాత కట్టిద్రోసు అని తేలిపోయింది ఐయిటి మార్కెట్ రంగం పెట్టె (10 పౌన్లు) 1 కి 0-8-0, 1-0-0 హెచ్చు ధరలకు బలాత్కారంగా అంటగడుతున్నారని ప్రాథమిక సొసైటీలు నిరంతరం ఆందోళన చేస్తున్నాయి పైగా చేనేత సొసైటీలు అసలే పెట్టుబడులు చాలక యిబ్బంది పడుతుండగా మిల్లుకొరకు నాటాలు చెల్లించవలసి వచ్చింది. ఐయిటి మిల్లులకుబలే ప్రత్తి, యితర ముడిపదార్థాలు కొనవలసి వస్తున్నది నేటి సహకార చట్టం 'కేవలాచట్టం' దాని నీడన ముడిపదార్థాల కొనుగోళ్లు, నిర్వహణల్లో అవినీతి హెచ్చిందని ఆరోపణలు వచ్చాయి ఐయిటి మిల్లులకంటే తక్కువ ధరలకు నూలు నందించేందుకు సాధ్యంగాని పరిస్థితు లున్నాయి

అందువల్ల చేలిండేకుంటే నూలు మిల్లులస్థాపించబడటం అవసరమే అది సహకార రంగమే కానక్కరలేదు. ప్రభుత్వం తానుగా పూనుకొనినాని, సైకోటువారిని ప్రోత్సహించినాని ఈ లోటాన్ని పూరించవలసియుంది

కాగా మన దేశంలో యింకా ప్రత్తి పంటను, ముఖ్యంగా మేలురకం ప్రత్తి పంటను కూడా పెంచుకోవలసి వుందనేది సత్యం. సాంఘిక న్యాయం కలిగించటానికి, అదనపు కొనుగోళ్లకు కక్కలుగటానికి మాత్రమేగాక, అధిక వస్త్రోత్పత్తికికూడా ధూళంస్కరణలు ఎంత అవసరమో పిటినిబట్టి స్పష్టం.

ప్రత్తి వ్యాపారంలో చట్టా వ్యాపారం

భారతదేశంలో 1956 - 57 లో 47 28 లక్షల చేళ్ళ ప్రత్తి (చేళ 1 కి 400 పౌన్లు) ఉత్పత్తి కాగా, 1960-61 లో 51 లక్షల చేళ్ళప్రత్తి ఉత్పత్తి అయింది. ఇది మన బట్టల ఉత్పత్తికి చాలనిమాట వాస్తవమే అదీ గాక, ఎలాగూ సన్నరకం నూళ్ళకు కాడటానికి ఆఫ్రికా దేశాల నుండి, అమెరికా నుండి మేలు రకం ప్రత్తిని దిగుమతి చేసుకోవలసివుంది. కాగా భారత ప్రభుత్వం ప్రత్తి ఉత్పత్తిని కాగా ప్రోత్సహించితే ప్రత్తిఉత్పత్తిలో దేశం స్వయం సమృద్ధంకావచ్చు

అయినా మనకు సంబంధించినంత వరకు ఇప్పుడు ప్రత్తి దిగుమతికి ఆటంకాలేమీ లేకనే ప్రత్తి నిల్వచేసే ప్రత్తి ప్రభువులు, మిల్లు ప్రభువులు ఉభయులూ చేరి ప్రత్తి ధరలను విపరీతంగా పెంచుతున్నారు. నూలు ధరలూ పెరుగుతున్నాయి అందువల్ల ప్రత్తి వ్యాపారంలో జరిగే ఘార్వర్డు వ్యాపారాన్ని (చట్టా వ్యాపారాన్ని) నిషేధించనిచో దేశంలో బట్టల పరిశ్రమ, ముఖ్యంగా చేనేత దెబ్బతింటుంది దీని వల్ల మిల్లు బట్టల వాడకంచార్గా హెచ్చుధర లివ్వవలసివస్తుంది. 1960 జూలై- ఆగస్టు ప్రాంతంలో యిదే జరిగింది. ప్రత్తిపై ప్రభుత్వం విధించిన గరిష్ఠ ధరలను బాగా పెంచాలని - అంతేకుండే బాగా ప్రత్తి ధరలు పెంచేసి - ప్రత్తి చట్టా వ్యాపారం - ఒత్తిడి తెచ్చారు ప్రత్తి రైతులు హెచ్చు ధరలు కావాలంటున్నారని మీయూపే కారణం చేతలం పాసం.

నూలు ధరల నిర్ణయం : రంగుల దిగుమతి

నూలు ధరలు (ప్రత్తి ధరలు) విపరీతంగా పెరిగిపోకుండా చూడవలసిన కర్తవ్యం ప్రభుత్వానిదే అయినా ఆ కర్తవ్యం సరవేర్చ బడుతున్న దాఖలాలు మనకు కనబడవు న్యాయంగా పెరిగిన కార్మికుల జీతాలు, నూడి వస్తువుల ధరలు పెరిగినా ఆ మేరకే నూలు ధరలను సంస్కరిస్తూ వుండటానికి ప్రభుత్వం పూనుకొని, ఆ పద్దులకు ధరలు దాటిపోకుండా చూడవలసిన ఆందోళన చేయవలసివుంది. అలాగే విదేశీమారకం కొరత అంటూ దిగుమతులను తగ్గించి బూకొన్నప్పుడల్లా రంగుల దిగుమతిని తగ్గించగాదనికూడా చేనేత వారు ఆందోళన చేయవలసి వుంది రంగులు విలాసవస్తువులకాదని ప్రభుత్వంచే గుర్తింపచేయవలసి వుంది.

తృతీయప్రణాళికలో ఉత్పత్తి, పథకాల డబ్బు కేటాయింపులు

చేనేత పరిశ్రమ అభివృద్ధి పథకాలకు తొలుత పెద్దమొత్తాలను కేటాయించడం తీరా ఆచరణకొచ్చేసరికి స్వల్పంగా వుండటం మామూలైంది చేనేతబోర్డు నెలకొల్పబడినప్పటి (25-10-1952) నుండి వివిధ చేనేత పథకాలకు యిప్పటి వరకు (అంటే తృతీయ ప్రణాళికాంతం వరకు) రు 97-75 కోట్లు మంజూరు చేయబడగా చివరకు అయిన ఖర్చు రు 35 కోట్లు మాత్రమే. (భారత ప్రభుత్వ ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో, హైద్రాబాద్,29-12-61).

అసలు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేనేత అభివృద్ధి పథకాలకుగాను రు. 180 కోట్లయినా కనీసంగా కావాలని చేనేతబోర్డు కోరగా కాస్త్రేకమిటీ దానినిరు 80 కోట్లకుతగ్గించింది. ఇలా చాలాసార్లు తగ్గింపు జరిగింది. చివరకు రు 86½ కోట్లు అన్నారు. తీరా పైసమాచారంచూస్తే మొత్తం 3 సంవత్సరాలలోనూ అయిన తుదిఖర్చు రు. 35 కోట్లుమాత్రమే అంటే కేటాయింపులకు, అసలు ఖర్చుకు పొంతే లేదా స్పష్టంగా తెలియటం లేదా!

తృతీయ ప్రణాళికలోనైనా మొత్తం కేటాయించారా అంటే అదేమీలేదు ప్రణాళికఖర్చు రెండవ ప్రణాళికపై దాదాపు రెండింతలు అండగా చేనేత పథకాలకు కేటాయించిన మొత్తం రు 84 కోట్లు మాత్రమే కేటాయించి రు 84 కోట్లు అయితే తీరా ఖర్చు ఎంతుంటుందో పూర్వానుభవం బట్టి వూహించుకోవచ్చు.

మొత్తం చేనేత పరిశ్రమను సహకారమయం చేస్తామంటూ యాభైఏళ్లనాటి చెందిన, కోటిన్నర ప్రజల వృత్తిని ఈ మొత్తం ఎన్నోవంతు?

విధులు ఎక్కువ : నిధులు తక్కువ

సహకార రంగానికి మాత్రమే పరిమితమైన చేనేతబోర్డు చేనేత సంక్షేమ పథకాలను ఎన్నో నిర్వహించవలసి వుంది మేరు కాపిటల్, వర్కింగు కాపిటల్, మార్కెటింగ్ డిపోలు, సేల్సు ఫ్యాక్టరీలు, రంగుల కార్ఖానాలు, త్రిప్ట్ ఫండు బాటా, సొసైటీలకు అప్పులు, జాకార్డులు, డాబీలకరకు డిజైనింగ్ సామగ్రి, రిటేలు, అధునిక పరికరాలసప్లయి, ఇండ్లకాలనీలు, ప్రచారంవంటి అనేక పథకాలను నిర్వహించవలసిన సంస్థకు ఈ రు 84 కోట్లు మీ మాత్రంచాలవు ప్రతి నీళ్ళమీద రుణకనోదుకులు చిలకరించినట్లు చిలకరించటం తప్పితే ఏపని తుదముట్టదు. అందరూ సొసైటీలలో చేరండని ప్రచారంచేస్తూ, ఆ చేనేతవారికి మేరుకాపిటల్, వర్కింగ్ కాపిటల్ సంపూర్ణంగా ప్రాథమిక సొసైటీలకిస్తేనా అవిపని చూపవలిగేది!

చేనేతబోర్డు నిర్వహించే నిధులు మాత్రం హెచ్చు, కాని, నిధులు మాత్రం చాల తక్కువ. పైగా దానికి కేటాయింపుల మేరకు ఖర్చుచేసే అధికారమూలేదు. సలహా స్వభావం మాత్రమే వుంది. దాన్ని కమిషన్ చేయాలన్న కోర్కెకూడా అలాగే మిగిలిపోయింది.

ఇక సహకార చట్టం అంటే నేత పుట్టించేవిధంగా మారిపోయింది. రెండు రాష్ట్ర సొసైటీలను ఇంకాపిలిపించేయలేదు అమెరికా మర్కెటింగ్ వ్యాపారంతో 'స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్' వ్యాపారాన్ని పైకి కేటు వ్యాపారులు దెబ్బకొట్టి ఆ ఎగుమతి వ్యాపారాన్ని తమ గుప్పెట్లో వుంచుకొనటంలో జయప్రదమయ్యారు. ఇలాంటి సమస్యలింకా ఎన్నో వున్నాయి ఇవన్నీ పూతకే గనుక వివరాలు అక్కరలేదు.

తృతీయ ప్రణాళిక ఆరంభమై 10 వ నెల నడుస్తున్నా యింకా ఉత్పత్తి లోటాలు ప్రకటించినట్లు తెలియలేదు. ఐదులక్ష చేనేతవారిలో గోలఎందుకని వూరుకొని వుంటారు రెండవ ప్రణాళిక కేటాయింపులనే అనుసరించ వచ్చు. నష్టమేమంటే ఆ కేటాయింపులు తీసుకరి వస్త్రనిమయం 18½ కోట్ల కక్కలను చేశారు. చదివస్తాడు లేకుండా పోతే అది మిల్లులకే లాభం (తాత కేటాయింపులు మిల్లులకు 544.40 కోట్ల గజాలు; చేనేత 248 కోట్ల గజాలు; పవర్ మగ్గాలకు 47 80 కోట్ల గజాలు.)

సెస్సు స్కీములు

ప్రభుత్వం సెస్సు నిధి క్రింద స్కీములను ప్రారంభించిన ఈ ఎనిమిది పంచవర్ష సంవత్సరాలలోనూ చేనేత పరిశ్రమకు శాస్త్రీయపరమనమే తప్ప కండపుష్టి కలగలేదు ఉదాహరణకు -అనేకసొసైటీలలో ఉత్పత్తిలో నూతన పరికరాలంటూ యిచ్చిన సామగ్రి - డాబీలు, పనిముట్లు, ఫెడల్ మగ్గాలు, డిజైనులు, ఇంకా చిల్లరమల్లర సామానులు- ఉపయోగించుకోగల శాపాలు, పెట్టుబడి లేక మూలబడిపోతున్నాయి

ప్రధానంగా కంటికి కనబడుతున్న

(మిగతా 6 వ పేజీలో)

మహాకవి గురజాడ జయంతి సందర్భంలో మాస్కోలో చదువుతున్న భారతీయ విద్యార్థులతో టెక్నికల్ సైన్సెస్ డైరెక్టరు శ్రీ కె రామయ్య మాట్లాడుతున్న దృశ్యం

అందరూమహానుభావులే!

రచన: శ్రీ గజ్జల మల్లారెడ్డి

క్రలయోనో కాకుండిన
కాంగిరేసు మాయో నో
ఏమానో సామాన్యుల
కెవ్వరికీ బోదపడని
పజిల్లాగ రామరాజ్య
పరిపాలన సాగుతోంది!
పదునాలుగు వత్సరాల
బహుతక్కువ కాలంలో
సాధించిన అభ్యుదయం
సంస్తుతించ తరమా? అని
విస్మయ ప్రశ్నార్థకాల
వెదజల్లును ఒక ఏలిక!
అనుమానం పెనవేసిన
అజ్ఞానుల కందరికీ
పరదేశ ప్రభువర్యులు
పసందైన విందుల్లో
ఆనందంగా పలికిన
అభినందన సందేశా
లచ్చుబోసి వదిలామని
ముచ్చటించు నొక నాలుక!
దారిద్ర్యం పై విజయం
దరి దాపుల్లో లేదని
అందరినీ పోషించుట
అతిగష్ట మ్మవుతుందని
సంతాన నిరోధానికి
సలహా లందిచ్చు నొకడు!
విద్యార్థులు రాజకీయ
విషయాలకు దూరంగా
దడిగట్టుక మెలగాలని
మడిగట్టుక నడవాలని
జడివానల హితబోధల
నుడువు నొక మినిష్టరుండు!
నియంతృత్వ శక్తులపై
జయంకొరకు పోరాలని
ఓట్లకొరకు పూళ్ళన్నీ
ఒడిగట్టుక తిరగాలని
ఉపన్యాస ఘోషలతో
ఉరుము నొక శనైశ్చరుండు!
ఉడుకురక్త ముప్పొంగే
యువకులడే రాజ్యమ్మని
చక్కలిగింతలనుపెట్టి
సరసమాడు నొక్క తాత!
పదవులకై జరుగు పరుగు
పందెంలో ముందు నిల్చి
అందరికీ అడ్డంబడి
హారం బూను నొక్క పీత!
పల్లెల్లో శనిదేవత
ఇల్లు గట్టుకున్నాదని
అప్పులతో ముప్పులతో
తిప్పలుబడు గ్రామీణుల
కెప్పటికో మోక్షమ్మని
చప్పరించు నొక మనిషి!
గ్రామమ్ముల నందనవన
సీమలుగా వర్ణిస్తూ
పల్లెటూళ్ళనే నమ్ముక
బ్రతకాలను నొక మహర్షి!
తిండి కొరత దేశంలో
గుండు సున్నయను నొకండు
కొరమాలిన అమెరికా
కుళ్ళుకంపు ధాన్యానికి
ఆప్యాయత కురిపిస్తూ
ఆవాహన చేయు నొకడు!
ప్రతివానికి ఓటుహక్కు
పందేరం చేశామని
స్వాతంత్ర్యం సమభావం
సంతర్పణ జరిపామని
పొగడలేక తడబడునొక
ప్రొద్దెరుగని బిచ్చగాడు!
మే మిచ్చిన ఓటు ముక్క
మా కిచ్చుట కోనిక్కా శే
అంటాడొక మిడిమేలపు
తుధికారపు ప్రావేలుపు!
పంచవర్ష ప్రణాళికల
భారమ్మును ప్రజలంతా
మోయాలని పార్టీల ప్ర
మేయానికి అందులోన
అవకాశమ్మే లేదని
వివరిస్తాడొక ప్రముఖుడు!
ఫలితాలను తమ పార్టీ
పద్దులోన జమగట్టుక
తాము లేనిచో దేశం
తల్లిలేని పిల్లేయని
ధాష్టీకం చలాయించి
నిష్ఠూరములాడు నొకడు
లంచగొండి మూకలపై
కంచుగొంతు సారిస్తూ
కంచరగాడిద లటంచు
గర్జిస్తాడొక ధూర్జటి!
ఇచ్చువాడు లేకుంటే
పుచ్చుకొనే దెవ్వండని
గాడిద గుర్రాల నొకే
గాట గట్టు నొక్క చెనటి!
ప్రజలే తమ పాలకులని
పొగడ్తల ధోరణిలో
కైవారం చేయు నొక్క
కాడెద్దుల శకుని మామ!
మేమే ప్రజ ప్రజలే మేం
ఏ మున్నది లేదాయని
అద్వైతం వల్లిస్తూ
అందరి పేరిట తానే
అరగించు నొక్క బకుడు!
అన్నదాత రైతుబాధ
లెన్నెన్నో పున్నాయని
కడవలతో, కుండలతో
కన్నీళ్ళను గార్చునొకడు!
పన్నులపై పన్నులతో
వెన్నువిరుగ దన్నుచునే
అన్నీ మీ మేలుకె లె
మ్మంటూ డొక మాయదారి!
జాతీ యాదాయంలో
కాతమ్ముల పెరుగుదలల
సగటు రేటు లెక్కిస్తూ
గణితశాస్త్ర గారడీల
కనుకట్టుల విద్యలతో
అభివృద్ధిని చూడండని
ఆర్భటించు నొక నేర్పరి!
పెంపొందిన సంపదలో
ఖళ్ళు కాకాలో, గుళ్లు కాకాలో,
మళ్ళుకాకాలో, పులకళ్ళు కాకాలో
ఆలోచించుకోండి, బాగా ఆలోచించుకోండి గుడ్ బై, గుడ్ బై, డబల్ గుడ్ బై.

చిత్ర జగత్తు

(8 వ పేజీ తరువాయి)

సూయజ్ పైన సిగ్గుమాలిన యుద్ధం జరిగింది అంతకన్న సిగ్గుమాలిన దండయాత్ర హంగేరీపై జరిగింది. తైవాన్‌లో అమెరికా నిర్వహిస్తున్న పాత్ర పరువై నడిచాడు. ఇండోచైనాలో కూడా అంతే.

రష్యా మొదలైన సోషలిస్టుదేశాలు మానవత్వాన్ని విడిచిపెట్టేశాయని కొందరు సోషలిస్టులు దృఢంగా నమ్ముదలచినప్పుడు దానికి కారణమేమై ఉంటుందని తాపీగా ఆలోచించవచ్చు వర్గవ్యవస్థలోనూ, ధనిక స్వాస్థ్యంలోనూ ఉండే స్వేచ్ఛలుదేశ వర్గరహిత సమాజంలో ఉండే స్వేచ్ఛలుదేశ. పిల